Whatsapp No: 9440662699
www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv
RNI No. APTEL 2015/ 66622




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 2 సంచిక 44, పేజీలు 8 రూ. 2/- ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 24- ఆదివారం 30, జూలై 2017



## రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిందే

ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూరుకి 60 కిమీల దూరంలో దేహాత్ జిల్లాలోని పరౌంఖ్ గ్రామంలో 1945లో రామ్‌నాథ్ పుట్టారు. నలుగురు అన్నలు, ఇద్దరు అక్కలు. తల్లి చిన్నప్పుడే పోయింది. గ్రామంలో వున్న బడిలో చదువుకుని, కాన్పూరులో బి.కామ్, తర్వాత ఎల్‌ఎల్‌బి చదివారు. 25 ఏళ్ల వయసులో ఢిల్లీకి వెళ్లి అడ్వకేటుగా ప్రాక్టీసు మొదలుపెట్టారు. ఢిల్లీ హైకోర్టులోను, సుప్రీం కోర్టులోను పనిచేశారు. 1977లో జనతా పార్టీ తరఫున మొరార్జీ దేశాయి ప్రధానిగా వుండగా వెళ్లి కలిస్తే ఆయన తన వద్ద ఎగ్జిక్యూటివ్ అసిస్టెంటుగా ఉద్యోగం యిచ్చారట. దానితో పాటు ఢిల్లీ హైకోర్టులో కేంద్రప్రభుత్వం తరఫున కౌన్సెల్‌గా పదవి కూడా ఇచ్చారు. 1979లో జనతా ప్రభుత్వం పడిపోయి 1980లో ఇందిరా గాంధీ అధికారంలోకి వచ్చింది. ఈయన కేంద్రం తరఫున 1980 నుంచి 1993 వరకు

- మిగతా 2 లో

## భారీ వర్షమా..!

# గుండె గుభేల్...





**రా.వా.ప్రతినిధి, అమరావతి :** వాతావరణ శాఖ భారీ వర్షాలు అని చెబితే చాలు సచివాలయ ఉద్యోగులు, రాజధాని వాసులకు భయం పుట్టుకొస్తోంది. ఇక్కడి వాగులు, వంకలు పూడ్చి వేయడంతో వరదల ఎప్పుడో ముంచేస్తుందని ఆందోళన చెందుతున్నారు. రెండు సంవత్సరాల క్రితం చంద్రబాబు ఏపీ రాజధానిని గుంటూరు జిల్లాలోని మంగళగిరి, తుళ్లూరు, తాడేపల్లి మండలాలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించగానే అందరు షాక్ తిన్నారు. కొండవీటి వాగు ఉగ్ర రూపంతో మునిగిపోయే ప్రాంతాన్ని రాజధానిగా ఎలా ప్రకటించారని మేధావులు సైతం అవాక్కు అయ్యారు. రైతుల వద్ద నుంచి 33 వేల ఎకరాలు తీసుకుని తాత్కాలిక సచివాలయాన్ని నిర్మించి పాలన సాగిస్తున్నారు. కొండవీటి వాగు నుంచి ఈ ప్రాంతం ముంపునకు గురి కాకుండా ఉండేందుకు వాగును డిజైనింగ్ చేసేలా సింగపూర్ నుంచి మాస్టర్ ప్లాన్ తయారు చేయించారు. ఈ మాటలు రెండేళ్ళ నుంచి చెబుతున్న కొండవీటి వాగు పనులు మాత్రం నేటికి పూర్తి కాలేదు. రాజధాని ప్రాంతంలో 13,500 ఎకరాలు కొండవీటి ముంపు ప్రాంతంగా ప్రభుత్వమే గుర్తించింది. వాగు నీటి వరద ఒక్కసారిగా వస్తే 10 గ్రామాలకు వారం రోజుల పాటు రాకపోకలు బందవుతాయి. కొండవీటి వాగులో

- మిగతా 2 లో

## త్వరలో రెండువేల నోటు రద్దు?

### ఆర్ఎస్ఎస్ ఒత్తిడే కారణం!



**న్యూఢిల్లీ :** ఐదు వందల రూపాయలు, వెయ్యి రూపాయల నోట్ల రద్దు అనంతరం ప్రభుత్వం కొత్తగా ఐదు వందల రూపాయలు, రెండువేల రూపాయల నోట్లను విడుదల చేసి ప్రజల్ని ఇక్కట్లు సుడిగుండంలోకి విసిరేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఇప్పుడిప్పుడే కొత్తరకం నోట్లకు అలవాటుపడుతున్నారు. అయినా నరేంద్రమోడీ ప్రభుత్వానికి ప్రజల

- మిగతా 2 లో

## అమరావతి అవినీతి మయం : చింతామోహన్



**రా.వా.ప్రతినిధి-విజయవాడ:** అమరావతిలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ ఆరోపించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు ముందు బాబు వస్తే జాబు వస్తుందని ఊదరకొట్టిన చంద్రబాబు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారన్నారు. తన ఇంటి వారికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చుకున్నారని.. ఇచ్చిన హామీలను

- మిగతా 7 లో






# రాజధాని వార్తలు

కలం

## ఉపాధ్యక్షుడి బరిలో వెంకయ్యనాయుడు

బీజేపీ గొంతును దేశవ్యాప్తంగా వినిపించడంలో సిద్ధహస్తుడైన ముప్పవరపు వెంకయ్యనాయుడును ప్రధాని మోడీ, జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాలు వారి గెలుపుకోసం ఆయనను సంపూర్తిగా వినియోగించుకున్నారనేది అక్షర సత్యం. ఆశువుగా, అలంకార ప్రాసలతో అలవోకగా ప్రతిపక్షాలను మట్టిగరిపించేయగల వాగ్ధాటి ఆయన సొంతం. మరీ ముఖ్యంగా మోడీని ఆకాశంకెత్తడంలో ఆయనకు ఆయనేసాటి. దేశప్రజలకు కోసం ఆదేవుడు పంపిన ప్రధాని మోడీ అని భేషజాలు లేకుండా చెప్పగలిగే ఒకే ఒక్క వ్యక్తి వెంకయ్యనాయుడు. మోడీ మంత్రిమండలిలో ఎంతమంది మంత్రులున్నా ఎవ్వరూ ఆపనిచేయలేదు. ఆవిషయంలో మాత్రం ఆయన కాంగ్రెస్‌ను మించిపోయారన్నది చెప్పక తప్పదు. అలాంటి వెంకయ్యనాయుడుని ఉన్నట్టుండి ఆయనకు ఇష్టంలేకపోయినా బలవంతంగా ఉపాధ్యక్షపదవికి పంపడం వెనుక చాలా కథలే నడిచాయన్నది వాస్తవం. అందులో ముఖ్యంగా చంద్రబాబుకు ఆయన సన్నిహితంగా ఉండటం కేంద్రానికి ఏమాత్రం ఇష్టంలేదు. అయితే ఎన్నికల్లో తెలుగుదేశంతో పొత్తుకు ఆయనేకారణం. అయినప్పటికీ బీజేపీ నష్టపోయింది లేదు. రెండు మంత్రి పదవులు, రెండు రాజ్యసభ సీట్లు పొందారు. అసలు రాష్ట్రంలో బీజేపీ ఆనవాళ్లే లేకపోయినా ఆ మాత్రం దక్కించుకోవడం చిన్నవిషయమేమీకాదు. అయినా ఎందుకో అధిష్టానాన్ని సంతృప్తి పరచలేకపోయాడు. నిజానికి మోడీకంటే, రాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేయనున్న రామ్‌నాథ్ కోవింద్‌కంటే వెంకయ్యనాయుడే సీనియర్ ఇంకా పవర్‌ఫుల్ కూడా. అలాంటి ఆయనకు రాష్ట్రపతిగా కాకుండా ఉపరాష్ట్రపతి నివ్వడం విచారించదగ్గ విషయమే.

రాష్ట్రం విషయానికి వస్తే సమైక్యాంధ్రప్రదేశ్‌ను భారాన్ని మోసే ఏసుక్రీస్తులా రాజ్యసభలో వ్యవహరించినా, ఆపై ప్రత్యేక హోదా రాబట్టడంలో కాని కనీసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడంలో కాని ఆయన తీవ్రంగా విఫలం చెందారు. దీంతో ప్రజలకు ఆయన మీద నమ్మకంపోయింది. అధికారంలోకి రాకముందు వెంకయ్యనాయుడికి, ప్రస్తుతం ఉన్న నాయుడికి చాలా తేడా ఉందని రాష్ట్ర ప్రజలు గమనించారు. దీంతో రాష్ట్రంలో ఆయనపై గౌరవాభిమానాలు తగ్గిపోయాయి. ఇది గమనించిన ఆయన కూడా రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అలా అని ఇక్కడి సీటును బీజేపీ ఏమాత్రం ఒదులుకోలేదు. ఆయన స్థానంలో రైల్వేమంత్రి సురేష్ ప్రభును ఇక్కడి నుంచే గెలిపించాల్సి వచ్చింది. అయితే ఆయన నిజంగా రాష్ట్రానికి ఏదైనా చేయాలనుకుంటే మాత్రం ఖచ్చితంగా చేయగలిగే సత్తా ఇంకా ఉంది. అదేమంటే కేవీపీ రామచంద్రరావు ప్రత్యేక హోదా కోసం ప్రవేశపెట్టిన ప్రైవేటు బిల్లును బీజేపీ ప్రభుత్వం ఆర్థిక అంశాలతో కూడుకున్న బిల్లంటూ పక్కన పెట్టేశారు. అది ఆర్థిక సంబంధమైనదా లేదా అనేది తేల్చవలసింది రాజ్యసభ చైర్మన్‌గా ఆయనపైనే ఉంది. నిజానికి తాను పుట్టినరాష్ట్రంపై ఏమాత్రం మమతాభిమానాలున్నా ఆయన ఆ బిల్లును ఆమోదించి రాష్ట్ర ప్రజలకు ఊరట కలిగించాలి.

ఏది ఏమైనా ఆర్‌ఎస్ ఎస్ వాదిగా ఆయనకు మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలంటే చిన్నచూపని, ఆంధ్రయూనివర్సిటీలో జరిగిన గొడవల్లో ఆయన దళితులతో అనేక మార్లు గొడవపడ్డారని, ఆయనపై విమర్శలున్న నేపథ్యంలో ఆయన అమ్మలా చూసుకునే పార్టీని ఆయన ఒదులుకొని, ప్రజాస్వామ్యవాదిగా, లౌకిక శక్తులకు ప్రోత్సాహం ఇవ్వవలసిన ప్రాధాన్యతా పదవిలో ఆయన ఎలా ఇమిడిపోతారో చూడవలసిందే. తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషల్లో అనర్గళంగా మాట్లాడగలిగిన ఆయన ఇకపై ఆచితూచి మాట్లాడ బోతున్నారు. గౌరవ సభ్యులను దారికి తెచ్చి ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చి పెద్దల సభ గౌరవమర్యాదలను కాపాడతారని ఆశిద్దాం.



కాటూరు రవీంద్ర త్రివిక్రమ్
కన్సల్టింగ్ ఎడిటర్, హైకోర్టు న్యాయవాది
98495 68901/83309 68901
katuruRavindraTrivikram
@gmail.com

పౌరులు-చట్టాలు

శాంతిభద్రతల కోసం

## ముందస్తు అరెస్టులు

21

భారత రాజ్యాంగ మార్గదర్శకాలను బట్టే-మన పాలక వ్యవస్థ వ్యవహరిస్తోందని మనం అర్థం చేసుకోవాలి. అలాగే రాజ్యాంగ హక్కుల ద్వారానే మనకు కోర్టులు రక్షణ కల్పిస్తున్నాయి. శాంతి భద్రతలు కాపాడటానికి రాజ్యాంగం కొన్ని అధికారాలు కూడా ప్రభుత్వానికి కట్టబెట్టింది. అవేమిటో చూద్దాం...



ముందస్తు బందీ (Preventive Detention)- కొన్ని సందర్భాలలో శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులను అదుపు చేయాల్సి ఉంటుంది. వారి గతకాల ప్రవర్తన ద్వారా అలాంటి హక్కులు ఎవరో అధికారులకు తెలిసే ఉంటుంది.

శ్రీ సమాజంలో ఏదో చిన్న సంఘటన, అల్లరి జరగగానే అసాంఘిక శక్తులు పాల్గొని దానిని పెద్దవి చేస్తాయి. అల్లర్లను ప్రేరేపించగల వ్యక్తులు నేరం చెయ్యకపోయినా ముందుగా అదుపులోకి తీసుకుంటారు. క్రింది సందర్భాలు వాటికి వర్తిస్తాయి.

(ఎ) రక్షణ, విదేశీ వ్యవహారాలు, దేశ భద్రత షెడ్యూలు ఏడు ఒకటవజాబితా 3 వ అంశం)

(బి) దేశభద్రత - శాంతి భద్రతల నిర్వహణ, పౌర సరఫరాలు పంపిణీ వ్యవస్థరక్షణ, ప్రజల ముఖ్యావసరాల సరఫరాలు 3 వజాబితా 3 వ అంశం) పైన చెప్పిన పరిస్థితులకు, విధులకు విఘాతం కల్గించే వ్యక్తులను లేక అలా చేస్తారనే అనుమానం ఉన్న వ్యక్తులను ముందస్తుగా అదుపులోకి తీసుకోవచ్చు.

ముందస్తు అదుపుకి ప్రధాన కారణం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగనియ్యకపోవడం. దీనికే శాంతి భద్రతల నిర్వహణకీ గల తేడాను గమనించాలి.

మొదటిది తీవ్రమైన ప్రజావసారాలకు విఘాతం

రెండవది స్థానికంగా ఏర్పడే శాంతిభద్రతల సమస్య 'ముందస్తు అదుపు' దేశ వ్యతిరేక, సంఘ వ్యతిరేక శక్తులను అదుపు చేయడానికి ఉద్దేశించినది. అలాంటి జాగ్రత్త తీసుకోకపోతే, దేశక్షేమానికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది.

'ముందస్తు అదుపు'కు విధాన పరజాగ్రత్తలు

రాజ్యాంగ అధికరణ 22(3)(బి) ముందస్తు అదుపుకి అధికారం ఇస్తే, అధికరణం 22(4) నుండీ(7) వరకు విధాన పరమైన జాగ్రత్తలు తెలియజేస్తాయి.

(1) మూడు నెలలకు మించి ముందస్తు అదుపులో ఒక వ్యక్తిని ఉంచడానికి ఏ చట్టమూ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టకూడదు. అయితే, మూడునెలల గడువు ముగిసే ముందు ఒక సలహా మండలి తన అభిప్రాయం ద్వారా గడువును పెంచవచ్చు. సలహామండలి సభ్యులు హైకోర్టు జడ్జిస్థాయి వ్యక్తులై ఉండాలి.

తర్వాత అధికరణం 22(4) లోని అంశమూ 22(7) (ఎ) మరియు (బి), 22(4) క్రింద చేయబడిన పార్లమెంటు చట్టం నిర్ధేశించిన అత్యధిక కాలాన్ని మించి ' ముందస్తు అదుపు' కు అధికారం ఇవ్వకూడదు.

(2) ముందస్తు బందీ లేక అదుపులోకి తీసుకున్న అధికారి, అందుకు గల కారణాలను సదరు వ్యక్తికి (ఎ) వీలైనంత త్వరగా తెలియ జేయాలి. (బి) అధికరణం 22(5) క్రింద, తన బందీ విషయం వెల్లడించుకునే అవకాశం వెంటనే కల్పించాలి.

(3)అధికరణం 22(బి) క్రింద ముందస్తు అదుపులోకి తీసుకునే అధికారి అందుకు గల కోణాలను , ప్రజా ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంటాయనిపిస్తే, వెల్లడించనవసరంలేదు.

(సశేషం)

## త్వరలో రెండువేల నోటు రద్దు?

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కట్లు పట్టనట్టున్నాయనుకోవడానికి రుజువుగా మరో సుడిగుండాన్ని సిద్ధంచేస్తోందనిపిస్తోంది. ఆర్‌ఎస్ఎస్ ఆదేశాల మేరకు కొత్తగా పింక్ రంగులో ఉండే రెండువేల రూపాయల నోట్లను ఉపసంహరించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టనుదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు రిజర్వ్‌బ్యాంక్ వ్యవహారశైలి అద్దం పడుతోంది. దేశంలోని అన్ని బ్యాంకులకు రిజర్వ్‌బ్యాంక్ నుంచే నిధులు అందుతాయి. ప్రస్తుతం బ్యాంకులకు రెండువేల రూపాయల పంపిణీని రిజర్వ్‌బ్యాంక్ నిలిపివేసింది. ప్రస్తుతం బ్యాంకులకు రిజర్వ్‌బ్యాంక్ సరఫరా చేసే పెద్దనోటు ఐదు వందల రూపాయల నోటే! రెండువేల రూపాయలను నెమ్మదినెమ్మదిగా చెలామణి నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటనా రాలేదు.

### ఆర్‌ఎస్ఎస్ కోరిక కూడా..

ఆర్‌ఎస్ఎస్ కూడా రెండువేల రూపాయల నోట్లను రద్దుచేయాలనే కోరుకుంటోంది. వచ్చే ఐదేళ్లలో రెండువేల రూపాయల నోట్లను దశలవారీగా ఉపసంహరించాలని ఆర్‌ఎస్ఎస్ వ్యూహకర్త గురుమూర్తి ప్రభుత్వానికి సూచించారు. చిన్న చిన్న నోట్ల చెలామణే శ్రేయస్కరమని ఆయన సలహా ఇచ్చారు. ఇందుకే త్వరలో రెండు వందల రూపాయల నోటును తీసుకొచ్చే పనిలో రిజర్వ్‌బ్యాంకు ఉందని తెలుస్తోంది. ఇందుకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ధ్రువీకరణ లేకపోయినా రాబోయే రెండువందల రూపాయల నోటును తీసుకొచ్చే పనిలో రిజర్వ్‌బాంకు ఉందని తెలుస్తోంది.

## రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిందే

(మొదటిపేజీ తరువాయి)

స్టాండింగ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా వున్నాడు. 1993తో ఆయన ప్రాక్టీసు ముగిసింది. 1991లో బిజెపి ప్రతిపక్షంలో వుండగానే తన 46 వ యేట ఆ పార్టీలో చేరాడు. 1994లో యూపీలో ప్రతిపక్షంలో వున్న బీజేపీపీ నాయకుడు కళ్యాణ్ సింగ్ రాజ్యసభ ఎంపీగా పంపాడు. 2000 వరకు నడిచిన పదవీకాలంలో 261 ప్రశ్నలు వేశాడు. 2000లో మళ్లీ గెలిపించి పంపితే ఈసారి ఆరేళ్లలో12 ప్రశ్నలు వేశాడు. ఎంపీ నిధులతో పదివేల మంది జనాభా వున్న తన వూరిలో కరెంటు సౌకర్యం,బాలికల కోసం పాఠశాల, రోడ్లు నిర్మాణంతోపాటు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ తెరిపించారు. ఆరెస్సెస్ నడిపేడా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ రిసెర్చి ఫౌండేషన్ నడిపేటప్పుడు కోవింద్ పుస్తకప్రచురణలతో సరిపెట్టకుండా బీజేపీ-ఆరెస్సెస్ కార్యకర్తలతో ప్రసంగాలు ఏర్పాటు చేశారు. ఆయనెప్పుడూ దళితులకోసం ఆందోళనలు, ఉద్యమాలు జరపలేదు. రామ్‌నాథ్ కోవింద్ ప్రమాణస్వీకారం తర్వాత ప్రణబ్‌ముఖర్జీని సైనికలాంఛనాలతో కోవింద్ సాదరంగానే తోడ్కొని వెళ్లి వీడ్కోలు పలికారు.

## గుండె గుభేల్...

(మొదటిపేజీ తరువాయి)

చిరువాగులు కలవడంతో ప్రవాహం ఉధృతంగా ఉంటుంది. దశాబ్ధాకాలంగా కొండవీటి వాగు ఈ ప్రాంత రైతులకు కన్నీరే మిగిల్చింది. దాదాపు రూ. 220 కోట్లతో ప్రారంభమైన కొండవీటి ఎత్తిపోతల పనులు నత్తనడకన సాగుతున్నాయి. రెండు నెలల క్రితమే హడావుడిగా ఉండవల్లిలో పనులు ప్రారంభించారు. జూలై నెలాఖరుకు నాటికి ఎత్తిపోతల పథకం పూర్తి కావాల్సిఉంది. అయితే ఇప్పటికి పునాదులు కూడా పూర్తికాలేదు. ఎత్తిపోతల నిర్మాణం కోసం చాలా ప్రాంతాలలోని వాగులు పూడ్చివేయడంతో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు పొలాలను మాత్రమే ముంచెత్తిన కొండవీటి వాగు ఇపుడు తమ గ్రామాలను ముంచేస్తుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రికిరాత్రి వర్షం పడితే కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డు కట్ట వేసే పరిస్థితి లేదు. ఇదే కాకుండా రోడ్ల నిర్మాణాల పేరుతో ప్రభుత్వం అనేక కాల్వలు పూడ్చివేసింది. ప్రభుత్వం ముందు చూపు లేకుండా వాగులు పూడ్చివేయడంతో జనం మండి పడుతున్నారు. అయితే అన్ని ఇబ్బందులు తొలగిస్తామని ప్రభుత్వం చెప్పుకొస్తోంది. వర్షాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఏర్పడిన శరవేగంగా కొండవీటి వాగు పనులు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఆగష్టు ఆరంభం నాటికి పనులు పూర్తి చేయాలని మాత్రం ఇటీవల ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాజధాని ప్రాంతం ప్రజలు మాత్రం భారీ వర్షసూచన అనగానే భయంభయంగా గడుపుతున్నారు.

### నత్తనడకన కొండవీటివాగు మళ్లింపు పనులు

కొండవీటి వాగు నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకునేందుకు బ్యారేజీ ఎగువన ఉండవల్లి, సీతానగరం సమీపంలో 2 నెలల క్రితం వరద నీటి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం మొదలుపెట్టింది. 16 వేల క్యూసెక్కుల నీటికి అవసరమైన 12 పంపులైన్లు పెట్టనున్నారు. 5 వేల క్యూసెక్కుల నీటిని ఒకేసారి ఎత్తిపోసేందుకు వీలుగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈ ఏడాది జులై నాటికి వరద నీటి ఎత్తిపోతలను పూర్తిచేయడం ద్వారా రాజధాని ప్రాంతాన్ని వరద నీటి ముంపు నుంచి తప్పించాలని ప్రభుత్వం భావించినా పనులు నత్తనడకన సాగుతున్నాయి. వర్షాకాలంలో కృష్ణానదిలో వరద వచ్చే సమయంలో వాగు ప్రవాహం స్వతహాగా నదిలో కలిసే వీలుండదు. పాలవాగు, పొట్టేలు వాగుల కలవడంతో కాండవీటి వాగుకి నీరు అదనంగా వచ్చి చేరతాయి. దీనిని నిరోధించేందుకు ప్రభుత్వం ఎత్తిపోతల నిర్మాణం చేపట్టింది.

# కాలానుగుణంగా సోకే వ్యాధులు



Dr. DWIBHASHYAM KASI VISHWANATH TEJASWI
B.A.M.S
CHINTALURU AYURVEDA PHARMACY
9032990138/ 9393990138
email:
dr.d.vishwanath@gmail.com

పార్టు 7

ఆయువు అంటే మన యొక్క ఇంద్రియాలు, శరీరం, మనస్సు, ఆత్మల యొక్క కలయిక. సాధారణంగా ప్రతి మనిషి కూడా ఎక్కువ ఆయుర్ధాయం కలిగి వుండాలని కోరుకుంటారు. ఇందులో తప్పేమి లేదు. కానీ బ్రతికినన్ని రోజులూ ఆరోగ్యంగా బ్రతకాలని కోరుకుంటే అందులో అనందం, హాయి వుంటాయి. అందుకే మిగిలిన అన్ని విషయాల కన్నా ఆరోగ్య రక్షణకు ఆయుర్వేదం ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చింది. వైద్య శాస్త్రాలలో అతి ప్రాచీనమైనది ఆయుర్వేదం.

క్రీ.పూ. 5000 సంవత్సరాల నాటికే ఆయుర్వేదం అష్టాంగములుగా (8 అంగములుగా) వ్యాపించి ఎంతో ప్రాచుర్యం పొందింది. ్ంది అంటే (సైడ్ ఎఫెక్ట్సు) ఆ వైద్యంలో (చికిత్సలో) లోపం వుంది అని మనకు తెలుస్తుంది. ఆయుర్వేదంలో మాత్రం ఏదయినా ఒక రోగానికి మందు వాడితే ఆ రోగం నయమయి రోగనిరోధక శక్తి పెరుగుతుంది ఇదే ఆయుర్వేదంలోని అద్భుత గుణం అని చరకుడు స్పష్టంగా చెప్పాడు.




**వర్షాకాలం వచ్చే వ్యాధులు**

ముఖ్యంగా 1) మెదడువాపు వ్యాధి 2) డెంగ్యూ జ్వరము, 3) చికెన్ గున్యా, 4) మలేరియా, 5) డయేరియా, 6)స్వైన్ ఫ్లై, 7)హెపటైటిస్ బి, 8) క్యాన్సర్, 9) హెచ్.ఐ.వి., 10) పైల్స్ (మూలవ్యాధి), 11) సోరియాసిస్, 12) గ్యాస్ట్రిక్, 13) షుగర్ (మధుమేహం), 14) బి.పి.ఇలా ఎన్నో వ్యాధులు మన ఇంట్లో పోవు దినుసుల్లా మన శరీరాల్లో భాగాలయిపోతున్నాయి.

నూనెలు,మషాలాలు,గొడ్డు కారాలు వేసుకుని తినడమే అల్సర్లు,కేన్సర్లకు కారణం. అందుకే ఆయుర్వేద శాస్త్రంలో పత్యాలకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చింది.ఒక్కొక్క జబ్బుకి కొన్ని ఆహార నియమాలు పాటించవలసి వుంది.కొన్ని జబ్బులకు కొన్ని ఆహార పదార్ధాలు నిషేధించబడ్డాయి. పైన మనం కొన్ని రోగాల పేర్లు చెప్పుకున్నాం.ముందుగా వాటిని ఎలా గుర్తించాలి డాక్టరు దగ్గరకు వెళ్ళేలోగా ఏ జాగ్రత్తలు పాటించాలి తెలుసుకుందామా!

1) మెదడువాపు వ్యాధి :దీని లక్షణాలు : 1) అకస్మాత్తుగా విపరీతమైన జ్వరం రావడం,2) కళ్ళు తిరగడం,3) వ్యాధి తీవ్రత ఎక్కువయిన కొద్దీ అపస్మారక స్థితికి చేరుకోవటం,4) శరీరంలో ఏ భాగానికయినా పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయి.ఇంకా ఆలస్యం అయితే (డాక్టర్ చూడటం,అంటే వైద్య సేవలు అందించటం లేటయితే శరీరం మెలికలు తిరుగుతూ కొట్టుకోవటం ఈ లక్షణాలు కనిపించగానే రోగిని తప్పకుండా వైద్యుని దగ్గరకు తీసుకువెళ్ళాలి.

**రాకుండా జాగ్రత్తలు :** మనం నిసించే 5 కిలోమీటర్ల వరకూ పందులు రాకుండా చూసుకోవాలి.

**2) డెంగ్యూ జ్వరము :** మంచి నీటిలో పెరిగే "ఎడిస్ ఈజిప్ట్ ఐ" అనే దోమ కరవటం వల్ల ఈ రోగం వస్తుంది.ఇది కరిచిన తరువాత మన శరీరంలోకి 4 రకాల వైరస్‌లు ప్రవేశిస్తాయి.డెంగ్యూ ఫీవర్,డెంగ్యూ హెమరైజ్డ్ ఫీవర్,డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అని మూడు రకాలుగా ఈ వ్యాధిని గుర్తిస్తారు.షాక్ సిండ్రోమ్ సోకినవారు మాత్రం ప్రాణాపాయ స్థితికి చేరుకుంటారు.

**లక్షణాలు :** హై టెంపరేచర్,కళ్ళు అటూ ఇటూ కదపలేని స్థితి,శరీరం ఎఱ్ఱగా కందిపోతుంది.ఒళ్ళు (ఎముకలు, కండరాలు) భరించలేని నొప్పులు,వాంతుల్లో రక్తం పడటం. డాక్టరుగారి సలహాలు ప్రకారం మాత్రమే నడుచుకోవాలి.ఏ మాత్రం అనుమానం వచ్చినా "ఎలైసా" అనే టెస్ట్ ద్వారా వ్యాధి గురించి తెలుసుకుని హాస్పటల్‌లో (తగ్గేవరకూ) వుంచటం మంచిది.

**3) చికెన్ గున్యా :** ఇది కూడా మంచి నీటిలోనే పెరుగుతుంది."ఎడిస్ ఈజిప్ట్" అనే దోమ కరవటం వల్ల ఈ రోగం వస్తుంది.ఇది రోగిని కుట్టి ఆరోగ్యవంతుణ్ణి కుడితే అతనికి కూడా ఈ వ్యాధి వస్తుంది.

**లక్షణాలు :** ఇది మందులు వాడితే తగ్గినట్టయి మళ్ళీ తిరిగబెట్టటం ఈ వ్యాధి లక్షణం.హై టెంపరేచర్,విపరీతమైన తలనొప్పి,ఒళ్ళు నొప్పులు,కీళ్లు కదపలేని స్థితి.

**తీసుకోవలసిన జాగ్రత్తలు :** ఈ జ్వరం వచ్చిన వారికి రెసిస్టెన్స్ (వ్యాధి నిరోధక శక్తి) తక్కువగా వున్నందువల్ల ఇతర వ్యాధులు

వచ్చే అవకాశం ఎక్కువ.వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వాడాలి.

**4) మలేరియా :** "అలనాఫిలస్" అనే దోమ ఈ వ్యాధి వస్తుంది.ఈ దోమ కుట్టిన 8 రోజుల నుంచి 12వ రోజుల్లో ఈ వ్యాధి బయటపడుతుంది.ప్లాస్మోడియా జాతికి చెందిన రెండు క్రిముల వల్ల మలేరియా వస్తుంది.

**లక్షణాలు :** విపరీతమైన చలి, ఒణుకుతో ఈ జ్వరం వస్తుంది.ఈ వ్యాధి తీవ్రత పెరిగే కొద్దీ దాని ప్రభావం కిడ్నీ,మెదడు,గుండెల పై పడుతుంది.

తీసుకోవలసిన జాగ్రత్తలు : ఈ వ్యాధి సోకినవారు 14 రోజులు క్రమం తప్పకుండా మందులు వాడాలి.ఖాళీ కడుపుతో మందులు వేసుకోకూడదు,మందులు మధ్యలో ఆపేస్తే మళ్ళీ తిరిగబెట్టే అవకాశాలు ఎక్కువ.దోమల్ని నివారించిక తప్పదు.

**5) డయేరియా :** (విరోచనాలు,అతిసారం) దీన్ని చాలామంది తేలికగా తీసుకుంటారు. కాని ఇది ప్రాణాంతకంగా గుర్తించాలి. విపరీతమైన కడుపులో నొప్పి,వాంతులు అవడం దీని లక్షణాలు.శరీరంలో నీటి శాతం తగ్గి గుండె,రక్త ప్రసరణ,మూత్రపిండాలు దెబ్బతింటాయి. కోమాలోకి కూడా వెళ్ళే అవకాశం వుంది.

**తీసుకోవలసిన జాగ్రత్తలు :** ఒ.ఆర్.ఎస్. ఎక్కువగా త్రాగాలి.లేదా ఒక గ్లాసు నీరుకి ఒక చెంచా పంచదార,అరచెంచా ఉప్పు కలిపి,ఆ నీటిని కొంచెం కొంచెంగా రోగి చేత త్రాగిస్తూ వుండాలి.శరీరం సాగే గుణం కోల్పోకుండా చూసుకోవాలి. వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి.

**6) స్వైన్ ఫ్లూ :** దీనికి కారణం హెచ్1ఎన్1 వైరస్. ఇది నాలుగు వైరస్‌లు కలిస్తే వచ్చింది.సీమ పంది,పక్షులకు చెందిన ఒక రకమైన వైరస్ వల్ల,మనుషుల్లోని రెండు వైరస్‌ల మిశ్రమంతో ఈ వైరస్ పుట్టింది.40 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత ఉన్న ప్రాంతంలో ఇది ఎదుటి వారికి సులభంగా వ్యాపిస్తుంది.ఇది ఒక్కసారి వచ్చింది అంటే నయమవడానికి 10 నుండి 14 రోజులు సమయం పడుతుంది.

**లక్షణాలు :** దీని గుర్తించటానికి ఏ,బీ,సీ అని మూడు వర్గాలుగా విభజించారు.

ఎ) వాంతులు,విరోచనాలు,తలనొప్పి,ఒళ్ళు నొప్పులు లాంటి లక్షాణాలు ఏవీ కనిపించవు.కొంచెం జ్వరం,దగ్గు,గొంతునొప్పి ఉన్నవారు ఈ వర్గంలోకి వస్తారు.వీళ్ళు 24 గంటల నుంచి 48 గంటల వరకూ డాక్టర్ పర్యవేక్షణలో వుండటం మంచిది.

బి) వీరికి విపరీతమైన జ్వరం,గొంతునొప్పి, జలుబు ఉంటే (ఇంతకు ముందు ఆస్తమా,మూత్రపిండాల,బి.పి,షుగర్ వంటి వ్యాధులతో బాధపడేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి) వీరు కూడా 24 గంటల నుండి 48 గంటల వరకు వైద్యుని పర్యవేక్షణలో వుండటం మంచిది.

సి)ఈ వర్గం వారికి పై లక్షణాలతో పాటు ఊపిరి తీసుకోవటం కష్టమవటం, కళ్ళు తిరగడం, బి.పి.తగ్గిపోవటం,గుండెల్లో నొప్పి,గోళ్ళు నీలంరంగులోకి మారటం.ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే హెచ్ 1,ఎన్ 1 పరీక్షలు చేయించుకొని వైద్యుని పర్యవేక్షణలో వుండాలి.

# భారతదేశానికి ఏకైక మిస్సైల్ మ్యాన్

**ఏ.పి.జె. అబ్దుల్ కలామ్**
**వర్ధంతి సందర్భంగా**
**(మరణం జూలై 27, 2015 )(వయసు 83)**

ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ అని ప్రముఖంగా పిలవబడే డాక్టర్ అవుల్ పకీర్ జైనులబ్ధీన్ అబ్దుల్ కలామ్ (అక్టోబర్ 15, 1931 – జులై 27, 2015 ), భారత దేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త ,11వ భారత రాష్ట్రపతి. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగారు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు. చెన్నై లోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందారు. భారత రాష్ట్రపతి పదవికి ముందు, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలమ్మెంట్ ఆర్గనైజేషన్, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) తో ఒక ఏరోస్పేస్ ఇంజనీర్ పనిచేశారు. భారతదేశం యొక్క మిస్సైల్ మాన్ పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి ,వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి క ృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్– అణు పరీక్షల లో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక , రాజకీయ పాత్ర పోషించారు. 2002 అధ్యక్ష ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ద్వారా అభ్యర్థిగా ప్రతిపాదించబడగా, ప్రతిపక్ష కాంగ్రేస్ మద్దతు తెలిపింది. ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచారు. కలాం తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివ ృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారత దేశం యొక్క అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్న సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు.

**బాల్యం, విద్యాభ్యాసం**

అవుల్ పకీర్ జైనులబ్ధీన్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఒక తమిళ ముస్లిం కుటుంబంలో 1931, అక్టోబరు 15 న జన్మించారు. తండ్రి జైనులబ్ధీన్, పడవ యజమాని ,తల్లి ఆషియమ్మ, గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాలకు చిన్న వయసులోనే పని ప్రారంభించారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్ధికంగా ఏ.పి..అబ్దుల్ కలామ్ తోడ్పడటానికి న్యూస్ పేపర్ పంపిణీ చేసేవారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవటానికి తపన పడేవారు , ఎక్కువ సమయం కష్టపడేవారు. రామనాథపురం స్క్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్ లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలాం సెయింట్ జోసెఫ్స్ కళాశాల, తిరుచిరాపల్లి చేరి, 1954 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందారు. అప్పట్లో ఈ కళాశాల మద్రాస్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థగా ఉండేది. ఈ కోర్సుపై అతనికి కోర్సు పూర్తి అయ్యేవరకు మక్కువ కలగలేదు. నాలుగు సంవత్సరాలు ఈ కోర్సు చదివినందుకు తరువాత చింతించారు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చేరారు. కలాం సీనియర్ తరగతి ప్రాజెక్ట్ పనిచేస్తుండగా, పురోగతి లేకపోవడంతో డీన్ అసంత ృప్తి చెంది ప్రాజెక్ట్ తదుపరి మూడు రోజుల్లో పూర్తి చేయకపోతే తన స్కాలర్షిప్ రద్దుచేస్తాను అని బెదిరించాడు. ఇచ్చిన గడువులో కష్టపడి పని పూర్తిచేసి డీన్ ను ఆకట్టుకున్నాడు. తరువాత డీన్ "కలాం నీకు తక్కువ గడువు ఇచ్చి ఎక్కువ ఒత్తిడి కలిగించాను" అన్నారు. ఎనిమిది స్థానాల కొరకు జరిగిన ప్రవేశ పరీక్షలో తొమ్మిదో స్థానం పొంది యుద్ధ పైలట్ కావాలనే తన కలను త ృటిలో కోల్పోయారు.



**శాస్త్రవేత్తగా:**

మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( చెన్నై) నుండి పట్టా పొందిన తరువాత 1960 లో, కలాం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలమ్మెంట్ ఆర్గనైజేషన్ (ఊ=ఊూ) యొక్క ఏరోనాటికల్ డెవలమ్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ శాస్త్రవేత్తగా చేరారు. కలాం భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చెయ్యటం ద్వారా తన వృత్తిని ప్రారంభించాడు, కానీ (ఊ=ఊూ) లో ఉద్యోగం చేయడంతొ ఆయన సంత ృప్తి చెందలేదు. 1969 లో, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో యొక్క మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ూూఎ–×××) ప్రయోగానికి డైరెక్టర్ గా పనిచేసి జూలై 1980 లో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాల్లో ఒకటిగా పేర్కొన్నారు.1970 , 1990 మధ్య కాలంలో, కలాం సోలార్ ప్రాజెక్టుల అభివ ృద్ధికి పనిచేశారు. రెండు ప్రాజెక్టు విజయవంతం అయ్యాయి. 1970 లలో స్థానికంగా తయారైన (ూూఎ) రాకెట్ ఉపయోగించి రోహిణి–1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇస్రో చరిత్రలో మైలురాయి. జూలై 1992 నుండి డిసెంబరు 1999 మధ్య ప్రధాన మంత్రి శాస్త్రీయ సలహాదారుగా ,డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలమ్మెంట్ ఆర్గనైజేషన్ ముఖ్యకార్యదర్శిగా వ్యవహరించారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రానో అణు పరీక్షలలో కలాం రాజకీయ , సాంకేతిక పాత్ర నిర్వహించారు.

**- ఖాన్**

## జైలు భరో విజయవంతం చేయండి సాంబశివరావు



**రా.వా.ప్రతినిధి, తాడికొండ :** వ్యవసాయరంగ పరిరక్షణ కోసం జూలై 24 నుంచి 26 వరకు జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భారతకమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి తెలిపింది. దీనిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకుల ముట్టడి కార్యక్రమలతో కూడిన గోడపత్రికను తాడికొండ నియోజకవర్గం పొన్నెకలు సి.పి.ఐ కార్యాలయములో విడుదల చేశారు. తాడికొండ నియోజకవర్గ సి.పి.ఐ కార్యదర్శి పచ్చల సాంబశివరావు మాట్లాడుతూ రైతాంగ రక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలు అమోదించిన స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాటమే ఏకైక మార్గమన్నారు. ఈ నెల 24న గుంటూరు కలెక్టరు ఆఫీసు వద్ద జరిగే ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ నాయకులు జె.వి రాజు, కాబోతు ఈశ్వరరావు ముప్పాళ్ళ శివశంకరావు, కోట భూపతిరావు, దామినేని పద్మారావు మందగిరి లక్ష్మి నారాయణ, సూకవరపు వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## వనం- మనం కార్యక్రమాలు ప్రారంభం



**రా.వా.ప్రతినిధి– తుళ్ళూరు :** మండలంలో రాయపూడి గ్రామంలో వనం–మనంలో భాగంలో ప్రతి ఒక్కరూ శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాయపూడి గ్రామంలో ఎస్టీ.ఆర్. సుజలవాటర్ స్కీమ్ ప్రాంగణం నుంచి వేణుగోపాల స్వామి శివాలయం,మసీదు వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని రాయపూడి గ్రామసర్పంచ్ రెంటుపల్లి నాగమణెమ్మ చేపట్టారు. ఈ కార్యక్రమములో గ్రామకార్యదర్శి గాదె వెంకటప్పయ్య, వార్డు మెంబర్లు,గ్రామప్రజలు పంచాయితీ సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# రాష్ట్రపతి భవన్ రాజదర్పం







మొఘల్ గార్డెన్



గ్రంథాలయం

రాష్ట్రపతి భవనం మొత్తం 130 హెక్టార్లో విస్తరించి ఉంది. విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతిపెద్ద అధ్యక్ష నివాసం ఇదే. ప్రధాన భవనమే ఐదెకరాల్లో నిర్మించారు. మొత్తం భవనం విస్తీర్ణం 15 ఎకరాలు.1911లో దేశ రాజధానిని కలకత్తా నుండి ఢిల్లీకి మారినప్పుడు. అప్పటి వైస్రాయ్ నివాసం కోసం 1912లో నిర్మాణం ప్రారంభించగా 1929 నాటికి పూర్తయ్యింది. మొత్తం 29 వేల మంది 17 ఏళ్లపాటు పనిచేశారు. మొఘలాయి నిర్మాణాల కౌశలం, యూరప్ శిల్ప శైలి రాష్ట్రపతి భవన్‌ను అత్యంత దర్పంగా చేశాయి. రాష్ట్రపతి భవన్ డోమ్... అంటే గోపురం కరెక్టుగా మధ్యలో ఉంది. భారతీయ, బ్రిటిష్ శైలులలో దీనిని నిర్మించారు. భవనానికి దాదాపు రెట్టింపు ఎత్తులో ఉంటుందీ డోమ్. 1929లో డోమ్ నిర్మాణం పూర్తయ్యింది. ఐదు కిలోమీటర్ల దూరం నుంచి చూసినా ఈ డోమ్ స్పష్టంగా కనిపిస్తుంది. దీని మధ్య నుంచే జాతీయ జెండా సగర్వంగా ఎగురుతుంది.



నగీషీలు చెక్కిన కుర్చీ



గార్డెన్‌లో అబ్దుల్ కలాం



అశోకా హాల్



డైనింగ్ హాల్

## ఫౌంటైన్లు - మ్యూజియం

రాష్ట్రపతి భవన్‌లో వాటర్ ఫౌంటైన్లు ప్రత్యేక ఆకర్షణ. రాజదర్పానికిది నిదర్శనంగా మెట్ల దగ్గర ఉండే ఎనిమిది పాలరాతి సింహపు విగ్రహాల నోటి నుంచి నీరు వస్తుంటుంది. అవకాశం ఉన్న ప్రతి భారతీయుడు ఒకసారి దర్శించవలసిన భవనం రాష్ట్రపతి భవనం. వారాంతరపు మూడు రోజులు ప్రదర్శనకు అనుమతి ఉంది. ఇదివరలో అక్కడికే వచ్చి టికెట్లు కొనుక్కోవలసి ఉండేది. అయితే ప్రస్తుతం ఆన్‌లైన్‌లో కూడా బుక్ చేసుకోవచ్చు. మొఘల్ గార్డెన్స్‌ను వీక్షించడానికి గతేడాది 7లక్షల మంది వచ్చారు.

– బోస్

## దర్బార్ హాల్ – అశోకా హాల్



దర్బార్ హాల్

రాష్ట్రపతి భవన్‌లో ముఖ్యంగా చెప్పుకోదగ్గవి. దర్బార్ హాల్, అశోకా హాల్. దర్బార్ హాల్‌ను రంగు రంగుల పాలరాతితో ఎంతో విలాసవంతంగా నిర్మించారు. అశోకహాల్ పర్షియా శైలిలో రంగురంగుల పైకప్పు, చెక్క ఫ్లోరింగ్‌తో నిర్మించారు. ఈ రెండు హాల్స్‌ను పార్టీలు, ఫంక్షన్లకు ఉపయోగిస్తుంటారు. దర్బార్ హాల్ ఫ్లోరింగ్ కోసం చాక్లెట్ కలర్‌లో ఉండే ఇటాలియన్ పాలరాయిని ఉపయోగించారు. పిల్లర్ల నిర్మాణానికి జైసల్మేర్ పాలరాతిని ఉపయోగించారు. దర్బార్ హాలులో ఐదు వందల మంది కూర్చునే వీలుంది. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దర్బార్ హాలులోనే ప్రమాణస్వీకారం చేశారు. భారతరత్న, పద్మ అవార్డులను ఇక్కడే బహూకరిస్తారు. ఇంకా ఉత్తర,దక్షిణ డ్రాయింగ్‌రూములు, భోజన, విందుశాలలు, రాజసానికి గుర్తుగా కళాఖండాలతో చేయబడ్డ కుర్చీలు దేశప్రథమపౌరుడి ఔన్నత్యాన్ని తెలుపుతాయి.రాష్ట్రపతి డైనింగ్ హాలులో ఒకేసారి 104 మంది కూర్చొని భోజనం చేసేందుకు వీలుగా పొడవైన టేబుల్ ఉంది. కిచెన్ మ్యూజియంలో బ్రిటీషుకాలం నాటి వంటపాత్రలను ఉంచారు. ఇంకా స్వాతంత్ర్య ఘట్టాలను గుర్తుకు తెచ్చే మ్యూజియం, 24 వేల అరుదైన పుస్తకాలు, రాతప్రతులు కలిగిన లైబ్రరీ, ఇప్పటివరకు రాష్ట్రపతులుగా చేసినవారి నిలువెత్తు ఫొటోలు, అత్యంత మనోహరమైన కార్పెట్లు ఉన్నాయి. మొఘల్ గార్డెన్ల అందాలు మాటల్లో వర్ణించలేం.



## మెర్సిడెస్ బెంజ్ ఎస్ 600 పుల్మాన్ గార్డు

దేశా ప్రథమ పౌరుడి కారు చాలా కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటుంది. గ్రేనేడ్లు, బాలిస్టిక్ ఆయుధాలు, ఏకే -47లు ఆ కారును తాకలేవు. అది మొత్తం బుల్లెట్ ప్రూఫ్‌తో తయారు చేశారు. అంతేకాదు మంటల్లో చిక్కుకున్నా దానంతటికి అదే ఆర్పుకునే శక్తి దానికుంది. ఒక్కసారి రాష్ట్రపతి దానిలోకి వెళ్లగానే డ్రైవర్‌కు ఆయనకు మధ్య గ్లాస్ తెరతో మూసుకుపోతుంది.అధునాతన జీపీఎస్ వ్యవస్థతోపాటు అందులో అత్యున్నత టెలికమ్యూనికేషన్లు ఉంటాయి. ఎదురెదురుగా ఉండే రెండు లైన్ల సీట్లవల్ల ఇతర దేశాధ్యక్షులతో ముఖాముఖి చర్చించే అవకాశం ఉంది. అంతేకాదు మాట్లాడుతూ చల్లచల్లగా తాగేందుకు రిఫ్రిజిరేటర్ కూడా ఉంటుంది. కారు టైర్లు కాలిపోయినా 80 కిమీ వేగంతో ప్రయాణించడం ఈ కారు ప్రత్యేకత. దీని ఖరీదు రూ.12 కోట్లు.

డ్రాయింగ్ హాల్



# స్వజనంపై పరాయి పెత్తనాన్ని సహించని రసూల్ ఖాన్

**కర్నూలు నవాబ్ గులాం రసూల్ ఖాన్(-1840)**

.............................................................

7 స్వంత గడ్డ మీద,స్వజనం మీద పరాయిపాలకుల పెత్తనాన్ని సహించలేక విజృంభించి ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారులు, కంపెని సైనిక బలగాలలో భయోత్పాతం సృష్టించిన యోధుడు గులాం రసూల్ ఖాన్ కర్నూలు నవాబ్‌గా 1823లో రాజ్యాధికారాన్ని చేపట్టారు.కర్నూలు నవాబ్‌గా ఆయన పాలన సాగించడం ఇష్టంలేని రసూల్ ఖాన్ దాయాదులు పలు కుట్రలకు పాల్పడ్డారు.చిన్నతనం నుంచి పరాయి పాలకుల అధికారాన్ని ఖాతరు చేయని గులాం రసూల్ ఖాన్ ఆంగ్లేయ నీడ కూడా తన సంస్థానం మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆంగ్లేయులతో ఎప్పటికైనా పోరు తప్పదని భావించి అందుకు అన్నివిధాల సిద్ధం కాసాగారు.ఆ క్రమంలో నిజాం రాకుమారుడు గోహల్ అలీ ఖాన్ (ముబారిజ్దౌలా)తో చేతులు కలిపి ఆంగ్లేయుల మీద పోరాటానికి కర్నూలు కోటను ఆయుధాగారంగా మార్చాడు.రసూల్ ఖాన్ దాయాదులు కారణంగా ఆయన రహస్య ప్రయత్నాల సమాచారం,1839 ఆగస్టు 23న బ్రిటిష్ రెసిడెంటు జనరల్ ఫ్రేజర్‌కు తెలిసింది.ఆ విషయమై ఆగమేఘాల మీద విచారణ జరిపిన ఆంగ్లేయాధికారి ఎడ్వర్డ్ ఆర్మ్‌స్ట్రాంగ్ బ్రిటిష్ రెసిడెంటు జనరల్ ఫ్రేజర్‌కు రాసిన లేఖ రాశాడు.ఆ లేఖలో 'కర్నూలు నవాబు ఆయుధ సంపత్తి,యుద్ధానికై అతడు



చేసిన సన్నాహాలు, పోగుచేసిన మందుగుండ సామగ్రి వర్ణనాతీతం. నవాబ్ భవనంలోని తోటలు, చివరకు అంత:పురం కూడా ఆయుధాలు మందుగుండు సామగ్రి తయారు చేసే కర్మాగారాలుగా మార్చారని గులాం రసూల్ ఖాన్ ప్రయత్నాలను ఆయన వివరించారు. ఆ సమాచారతో ఖంగుతిన్న బ్రిటిష్ రెసిడెంటు ఫ్రేజర్ ఆఘమేఘాల మీద బళ్ళారి సైనిక స్థావరంలోని సైన్యాధికారి కల్నల్ ఎ.బి.డైసీను రప్పించాడు.నవాబ్ గులాం రసూల్ ఖాన్‌ను నిర్భంధించమని ఆజ్ఞలు జారీచేసి కర్నూలు కోట ముట్టడికి పంపాడు.1839 అక్టోబరు 12న ఆంగ్లసైన్యాలు కర్నూలు కోటకు అన్ని వైపుల నుండి ముట్టడించాయి.1839 అక్టోబర్ 18 వరకు ఆంగ్లసైన్యాల గుంపుతో తలపడిన నవాబ్ గులాం రసూల్‌ను కర్నూలు సమీపాన గల జోహరాపురం వద్ద శత్రుసైన్యాలు నిర్బంధించి,తిరుచానపల్లి తరలించి కారాగారంలో బంధించారు.1840 జూలై 12న నవాబు వ్యక్తిగత సేవకుడ్ని లోబర్చుకుని ఆతని ద్వారా ఆయనకు విషాహారం ఇప్పించారు.ఆ విషాహారంతో గులాం రసూల్ ఖాన్ కన్నుమూయగా ఆ హత్యానేరాన్ని ఆయన సేవకుడి మీద మోపి అతనికి మరణశిక్ష విధించారు.గులాం రసూల్‌ను అంతం చేయడానికి తామల్లిన కుట్ర సమాచారాన్ని సమాధి చేయడానికి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు ప్రయత్నించారు. ఆంగ్లేయాధికిరులు ఎంత వ్యూహాత్మకంగా జాగ్రత్తపడినా ఆ కుట్రను కాలగమనంలో చరిత్ర బహిర్గతం చేసింది.భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చిరస్మరణీయమైన ఖ్యాతిని గడించిన నవాబ్ గులాం రసూల్ ఖాన్‌ను స్తుతిస్తూ రాయలసీమ ప్రాంతంలో ఆయన చారిత్రక వీరగాధను 'కందనవోలు నవాబు కథ' గా ఈనాటికి జానపదులు,ప్రజలు పాటలు పాడుకుంటున్నారు.

**(ముస్లిం స్వాతంత్ర్య సమరయోధులు ఆల్బమ్ 'చరితార్థులు' నుంచి....)**



**Syed Naseer Ahamed**
Mobile: 9440241727.
E-mail: naseerahamedsyed@gmail.com

# ప్రకాశం బ్యారేజ్‌కు జల కళ

**రా.వా.ప్రతినిధి, అమరావతి :** ప్రకాశం బ్యారేజీ పూర్తిస్థాయిలో నిండి జలకళను సంతరించుకుంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిన కారణంగా గత కొద్ది రోజులుగా ఖమ్మం జిల్లాలో కురిసిన వర్షాలకు మునేరు సహా పలు వాగులు వంకల ద్వారా నీరు బ్యారేజీకు చేరుకుంది. దీంతో బ్యారేజ్ వద్ద పూర్తిస్థాయిలో నీటి మట్టం 12 అడుగులకు చేరినట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 3.07 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. భారీ వర్షాలు, ఎగువ నుంచి వరద నీటి రాకతో పట్టిసీమ నుంచి నీటి పంపింగ్‌ను మంగళవారం నుంచి నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఎగువ నుంచి 15 వేల క్యూసెక్కుల నీరు బ్యారేజ్‌కు చేరుతుండగా అందులో 9 వేల క్యూసెక్కుల నీటిని కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు,6500 క్యూసెక్కుల నీటిని కృష్ణా,పశ్చిమ ప్రధాన కాలువల ద్వారా సాగుకోసం వినియోగిస్తున్నట్లు తెలిపారు. వరద నీరు మరింత పెరిగినట్లయితే బ్యారేజీ వద్ద 12 అడుగులకు మించి నీటిని నిల్వ చేసే అవకాశం లేనందున మిగిలిన నీటిని సముద్రంలోకి విడిచిపెడతామన్నారు. కాగా ఈ వేసవిలో నీటి వినియోగం ఎక్కువైన కారణంగా బ్యారేజ్ వద్ద నీటి మట్టం 8 అడుగులకు పడిపోయిన విషయం తెలిసిందే. ఖమ్మం జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా కేవలం ఒక్క రోజులో 3 అడుగుల నీటిమట్టం పెరిగింది.

## మన కోసం

| | | | |
|---|---|---|---|
| శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోర్స్ | తుళ్ళూరు | చందోలు సత్యనారాయణ | 9441411432 |

**రెస్టారెంట్స్**

| | | | |
|---|---|---|---|
| బిర్యానిస్ | విజయవాడ | బిర్యానిస్ | 7032202222 |
| స్వాగత్ మెస్(వెజ్) | మల్కాపురం | చిగురుపాటి | 90329 58580 |
| ఎస్.ఆర్.కె. గ్రాండ్ | మందడం | శ్రీనివాస్ | 9553023388 |

**షాప్స్**

| | | | |
|---|---|---|---|
| రేమాండ్స్‌టైలర్స్ | తుళ్ళూరు | ఎస్.కె. జాని | 9492470426 |
| వర్షిత ఫోటోస్టాట్ | రాయపూడి | పోతురాజు | 9985853188 |
| బిస్మిల్లా పెయింటింగ్ వర్క్స్ | రాయపూడి | షేక్. మజీదు | 7095880828 |
| కె.జి .ఎన్. కారు ట్రావెల్స్ | రాయపూడి | ఎస్.కె.సుబాని | 97040 74820, |
| వైభవ్ డ్రస్సెస్ | తుళ్ళూరు | ఎస్‌వి. పున్నారావు | 9848407935 |
| చైతన్య గోదావరి బ్యాంకు | రాయపూడి | | 08645244266 |
| ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్ | రాయపూడి | ఉంగరాలఖాజ | 9441275466 |
| అంజుమన్ టెంట్ హౌస్ | రాయపూడి | పఠాన్ బాషా ఖాన్ | 9502085516 |

**ట్రేడర్స్**

| | | | |
|---|---|---|---|
| సాయి గణేష్ | వెలగపూడి | జొన్నలగడ్డ మనోజ్ కుమార్ | 7382371111 |
| శ్రీ చంద్రిక | రాయపూడి | కోలా శ్రీనివాసరావు | 908073516 |

**మ్యారేజీ లింగ్స్**

| | | |
|---|---|---|
| షేక్ జానీ | విజయవాడ | 9948450761 |

# గో రక్షకులపై శివసేన ఫైర్

**ముంబై :** ఇటీవల కాలంలో గో రక్షకుల దాడులు పేట్రేగి పోతుండడంపై బీజేపీ మిత్రపక్షమైన శివసేన మండిపడింది. అమాయక ప్రజలపై గోమూకలు బహిరంగంగా, సామూహికంగా దాడులకు తెగబడుతుండడాన్ని ఖండించింది. అమాయక ప్రజలపై కాదు ఉగ్రవాదులపై తమ ప్రతాపాన్ని చూపించి వీరత్వాన్ని నిరూపించుకోవాలంటూ గోమూకలకు సవాల్ విసిరింది. కాశ్మీర్‌లో అమర్‌నాథ్ యాత్రికులపై ఉగ్రవాదులు దాడికి తెగబడినప్పుడు ఈ స్వీయ ప్రకటిత గో రక్షకులు ఏమయ్యారంటూ ప్రశ్నించింది. గో రక్షకుల అంశం రోజురోజుకూ రాజుకుంటోదనీ, ఈ సెగ ప్రధాని నరేంద్ర మోడీని తాగుతోందని శివసేన అధికార పత్రిక సామ్నా సంపాదకీయం పేర్కొంది. గో రక్షణ నేపథ్యంలో దేశం విడిపోవాలని పాకిస్థాన్ ఆకాంక్షిస్తోందని తెలిపింది. గోరక్షణ నెపంతో దేశవ్యాప్తంగా సామూహిక దాడులు, బహిరంగ హత్యలు జరుగుతుండడంపై శివసేన స్పందించింది. దేశ వ్యాప్తంగా ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి. బీఫ్‌ని తరలిస్తున్నారన్న అనుమానంతో వారిని చంపేస్తున్నారు. అంటూ కమ్ముకుంటున్న తరుణంలో అంతర్యుద్ధం దేశ సమగ్రతకు తీవ్ర ముప్పు అని సేన పేర్కొంది. ఆయుధం చేతపట్టి పగ తీర్చుకునేందుకు కాశ్మీర్‌కు వెళ్లేందుకు ఈ గోముకలు ఇబ్బంది లేదుగా అంటూ ఎద్దేవా చేసింది. అమయక, నిస్సహాయ ప్రజలపై ప్రతాపం చూపడం కాదు అన్ని స్థాయిల్లోనూ ధైర్యసాహసాలు కనబర్చాంటూ హితవు పలికింది. నేడు దేశంలో మనుషుల ఉన్నా పశువు ప్రాణాలకు విలువ పెరిగిపోయిదంటూ వ్యంగ్యాస్త్రాలు సంబంధించింది. గో రక్షకుల దాడులపై ప్రతిపక్షాల మండిపడుతుండడంతో పరిస్థితిని చెక్కబెట్టేందుకు మోడీ యత్నించారు. ఈ క్రమంలో గో రక్షణ నెపంతో గూండాయిజాన్ని ఆక్షేపించేది లేదని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేశారు.

# ఆలోచించు అత్తమ్మా!

**కోడలు పిల్లా.కామ్**

" ఏంటి సీతా, కళ్ళు తెరుచుకునే నిద్రపోతున్నావ్? తమలపాకు బజ్జీ చేశాను, తిను" అంది సుమిత్ర.

" అయ్యో అత్తా, నువ్వెందుకలాంటి పనులు పెట్టుకుంటావ్? నేను చేసేదాన్నిగా" అంటూ ప్లేటందుకుంది సీత

" యమా తీవ్రంగా ఆలోచిస్తున్నావేంటి, సీఎంగానీ ఛీఫ్ ఎడ్వయిజర్‌గా రమ్మనలేదు గాదా?" అంటూ నవ్వింది సుమిత్ర

"ఎడ్వయిజర్ పోస్టేం ఖర్మత్తా.. ఏకంగా హోం మినిస్ట్రీయే ఇస్తారట, వెళ్ళనా? " కౌంటర్ ఇచ్చింది సీత

"జీవితాలే ఆరిపోతున్నాయి, పకోడీలదేముందిలేత్తా?"

" ప్రపంచాన్నంతా భుజాలమీద మోస్తున్నట్టు ఆ విరక్తేంటి?"

" ఏం లేదుగానీ, ఇందాక భారతక్కకి ఫోన్ చేయమన్నావు.. మర్చేపోయాను, ఇప్పుడు చేయనా అత్తా?"

" ఈ టైంలో క్లినిక్‌లో వుంటుందంటావా?"

" అవునత్తా, ఆరున్నరైందిగా.. క్లినిక్‌లోనే వుంటుంది"

" అయితే ఇప్పుడొద్దు. ఇతర్లకి తెలీకూడదు.. పది తర్వాత చేద్దాం, ఇంటికొచ్చేస్తుంది"

" ఏంటత్తా, భారతక్కతో అంత రహస్యాలేమున్నాయి?"

" రహస్యమే మరి.. పక్క ఫ్లాట్లో సుగుణమ్మ కోడలు తులసి కడుపుతో వుందిగదా! ఈసారైనా మగపిల్లాడు పుట్టాడో లేదోనని బెంగపెట్టుకున్నారు. బయటెక్కడా శ్కానింగ్ ఒప్పుకోడంలేదటగా.. భారతీ మన బంధువే కాబట్టి కాస్త చూసి చెప్తుందని" అంది సావిత్రి.

" వామ్మో, ఇంతలావు క్రిమినల్ పనులా? అలా చేయడం క్రైమని నీకు తెల్సా? చేయించుకున్న తులసినే కాదు, చేసిన భారతక్కని , అందుకు పురమాయించిన వాళ్ళత్తని.. అఖరికి నిన్నూ నన్నూ కూడా బొక్కలో తోస్తారత్తా.. ఏమనుకున్నావో"

" ఇదేం నేరమే సీతా, చోద్యం కాకపోతే? పొట్టలో ఏ బిడ్డుందో కనిపెట్టే మిషనొకటుంది కాబ్బట్టి అడుగుతున్నాం అంతేగా'

" అందులో వున్న కిటుకు నీకర్థం కావడంలేదత్తా! శ్కానింగ్‌లో ఒకవేళ ఆడపిల్లని తెలిస్తే ఆ పైన అబార్షన్ చేయించమంటారు"

" పోనీ అలాంటి వెసులుబాటుంటే చేయించుకుంటారు మనదేం పోయింది?"

" ఇవాళ మా ఆఫీసులో ఇలాంటి కేసే విన్నాను. మా కొలీగ్ రాజేష్ భార్యకి అబార్షన్ చేయిస్తే ఆమె ప్రాణమే పోయిందట"

" అయ్యయ్యో ఆపరేషన్ వికటించి వుంటుంది"

" నాలుగునెల్ల గర్భవతిగా వుండగా ఎవరో ఆడపిల్లని జోస్యం చెప్పారట.. అబార్షన్ చేయిస్తే.."

" ఈ పిల్లకి మూణ్ణెల్లేలే సీతా, ఏం కాదుర"

" అత్తా వాళ్ళకంటే బుద్ధీజ్ఞానం లేదు, నువ్వు కూడా ఇంత చెత్తగా ఎలా ఆలోచిస్తున్నావ్? ఈ భ్రూణహత్యల్ని నివారించడానికే ప్రభుత్వం శ్కానింగ్‌ని బ్యాన్ చేసింది. తెలీగానే చిదిమే సేవారిమీద నీకు అసహ్యమేయడంలేదా?

నాన్నమ్మ లేకపోతే నువ్వు, నువ్వు లేకపోతే నీ పిల్లల పుట్టేవాళ్ళా? సృష్టిలో ఆడామగా సమానమేగా అత్తా లోకంలో అన్నీ సజావుగా వుండాలంటే అందరూ వుండాలిగా! ఇప్పటికే అమ్మాయిల శాతం బాగా తగ్గిపోయింది. కొన్నాళ్ళు పోతే పెళ్ళి చేసుకోడానికి ఆడపిల్లలే కరువైపోతారు..

సుమిత్ర ఆశ్చర్యంగా చూస్తోంటే " ఇదేం అతిశయోక్తి కాదత్తా ఈ మధ్య బీహార్‌లో అదే జరిగింది. పెళ్ళికి ఆడపిల్లే దొరక్కపోతే ఇంకో రాష్ట్రం పరిగెట్టి అమ్మాయిని వెతికి చేసుకున్నాడట ఓ కుర్రాడు. తీరా ఆ పిల్ల అత్తవారింట్లో సుఖంగా వుంది కదాని ఆమె తల్లిదండ్రులు చూద్దామని



వెళ్తే...

"ఏం చేశాడేంటి ఘనుడు, ఏడ్పించుకు తిన్నాడా?

" ఏడ్పులాంటి చిన్న పదాలు సరిపోవు.. కుర్రాడి అన్నదమ్ములంతా కలిపి ఆ పిల్లకి ఏకంగా ఐదుగురు భర్తలయ్యారట"

" అదేం ఘోరం? "

" అదే మరి, ఆడపిల్లల్ని భూమ్మీదికి రానీకుండానే చంపేస్తోంటే ఇంకెన్ని వికృతాలు చూడలో నువ్వే ఆలోచించు"

" నేనింత లోతుగా ఆలోచించలేదు.. చిన్నదానివైనా బాగా చెప్పావే సీతా" అంటూ కోడల్ని మనసారా మెచ్చుకుంది సుమిత్ర.

**- లేఖ**

# వేల కోట్లే లక్ష్యం..!

- జియో ఫోన్ ఉచితం
- రూ.1500ల డిపాజిట్..
- మూడేళ్లకు వాపస్
- వాటాదార్లకు బోనస్
- అంబానీ 'స్మార్ట్' ప్లాన్...!

**ముంబై :** రిలయన్స్ ఇండ్రస్టీస్ అధినేత ముఖేష్ అంబానీ ముంబైలోని బిర్లా మాతోశ్రీ ఆడిటోరియంలో జరిగిన 40వ వార్షిక సర్వ సభ్య సమావేశంలో వినియోగదారులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. భారతీయులందరికీ జియో ఫీచర్ ఫోన్‌ను ఉచితంగా అందుబాటులోకి తేనున్నట్లు సంచలన ప్రకటన చేశారు. భారత ఇంటెలిజెంట్ స్మార్ట్‌ఫోన్‌గా ముఖేష్ అభివర్ణించారు. జియో ఉన్నంతకాలం వాయిస్ కాల్స్‌పై ఎటువంటి రుసుము వసూలు చేయబోమని తెలిపారు. మేడిన్ ఇండియాలో భాగంగా భారతీయ యువ శాస్త్రవేత్తలు ఈ ఫోన్‌ను రూపొందించినట్లు వాటాదారుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు. జియో సేవలు దేశంలో అందుబాటులోకి వచ్చాక రోజుకు 250 కోట్ల నిమిషాలను ఉచితంగా అందించినట్లు తెలిపారు. నెలకు 125 కోట్ల గిగాబైట్ల డేటాను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జియో ఖాతాదారులకు ఫీచర్‌ఫోన్‌ను తీసుకునేవారు సెక్యూరిటీ డిపాజిట్ కింద మూడేళ్ల అనంతరం (36నెలల తర్వాత) వినియోగదారులకు రిఫండ్ చేస్తామని అంబానీ తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి జియో ఫోన్లు అందుబాటులోకి రానున్నాయి. వాయిస్ కాల్స్ పూర్తిగా ఉచితంగా డేటా ప్యాక్ రూ.153లకే నెల రోజులు వాలిడిటీతో అన్‌లిమిటెడ్ డేటా అందుబాటులోకి రానుంది. నెలకు రూ.309తో జియో టీవీ సౌకర్యం కల్పించామని, జియో ఫోన్ ద్వారా టీవీకి కనెక్ట్ చేసుకునే సదుపాయం ఉందని వివరించారు. బ్రాడ్‌బ్యాండ్ సేవల విషయంలో 156వస్థానంలో ఉన్న భారత్ ప్రస్తుతం అగ్రస్థానానికి చేరుకోవడం హర్షణీయమన్నారు. ప్రస్తుతం 10




కోట్లమందికిపైగా వినియోగదారులకు తమ సేవలు అందిస్తున్నట్లుగా ముఖేష్ తెలిపారు. ఆగష్టు 24 నుంచి ఈ ఫోన్ల బుకింగ్ ప్రారంభిస్తారు. జియో భారత్‌లో డిజిటల్ విప్లవాన్ని జియో తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 10,000 జియో కార్యాలయాలను ప్రారంభిచనున్నట్లు పేర్కొన్నారు. ముఖేష్ పిల్లలు ఇషా, ఆకాష్ అంబానీ, కిరణ్ ఈ ఫోన్ ఫీచర్స్ గురించి డెమో ఇచ్చారు. వాయిస్ కమాండ్‌తో ఈ ఫోన్ పనిచేస్తుందనీ జియో ఆప్స్ జియో సినిమా, జియో మ్యూజిక్ ఇన్‌బిల్ట్ చేసినట్లు తెలిపారు.

**వాయిస్ కమాండ్ ఫోన్**

కిరణ్, ఆకాశ్‌లు జియో ఫోన్‌లతో వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రాక్టికల్‌గా కాల్ చూపించారు. కిరణ్, ఆకాశ్‌కు కాల్ చేయమని చెప్పగానే ఆటోమేటిక్‌గా కాల్ ఆకాశ్‌ను రీచ్ అయింది. అంతేకాదు మెసేజ్‌లు కూడా వాయిస్ కమాండ్‌తో పంపించింది.

**ప్రీలోడెడ్ అప్లికేషన్స్**

జియో అందించే అన్ని రకాల ప్రీ లోడెడ్ అప్లికేషన్స్ జియో ఫోన్‌లో ఉచితంగా వినియోగదారుల అందుకోనున్నారు.

**ఎమర్జెన్సీ కాంట్రాక్ట్**

ఫోన్‌లోని నెంబర్ 5ను నొక్కిపట్టుకోవడం ద్వారా ఎమర్జెన్సీ కాంట్రాక్ట్‌కు ప్రమాదంలో ఉన్నప్పుడు మెసేజ్ పంపుకోవచ్చు. దీన్ని కూడా ప్రాక్టికల్‌గా ఆకాశ్, కిరణ్‌లు వార్షిక సమావేశంలో చేసి చూపించారు. ఎమర్జెన్సీ మెసేజ్‌లో లోకేషన్‌తో పాటు లాంగిట్యూడ్, లాటిట్యూడ్ వివరాలు మెసేజ్‌లో వెళ్లాయి. రెహమాన్ వందేమాతరం, బాహుబలి- 2 ట్రైలర్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాంలను జియో ఫోన్‌లో ప్లే చేసి వినిపించారు.

**బోనస్ ఆఫర్ ప్రకటన**

వాటాదార్లకు బోనస్ ఆఫర్ ప్రకటించింది. 1:1 బోనస్ ప్రకటించారు. ప్రతిషేరుకు అదనంగా ఒక షేర్ బోనస్‌గా లభిస్తుంది. దీనితో రిలయన్స్ షేరు 3.19శాతం లాభపడి 1,578 వద్ద కొనసాగుతుంది. వార్షిక సభ్య సమావేశంలో కీలక ప్రకటన చేసిన నేపథ్యంలో ఆర్ఐఎల్ షేర్లు భారీగా పెరిగాయి. ఒక్కో షేరు ధర 4శాతం పెరిగి 9 ఏళ్ల గరిష్టానికి చేరింది.

## ఉచిత 'కాల్' సేవలు

**100 –** ఎక్కడైనా కొట్లాట జరుగుతున్నదా? శాంతి భద్రతలు కాపాడటం కోసం కాల్ చేయండి..

**101 –** అగ్ని ప్రమాదాలు.జరిగితే వెంటనే ఫోన్ చేయాల్సిన నంబర్.

**104 –** గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను అందించేందుకు మొబైల్ వైద్య సర్వీసు కోసం.

**108 –** అత్యవసరంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించాలంటే వైద్యసేవల కోసం

**1090 –** పోలీసులకు దరఖాస్తులు ఇచ్చినా తీసుకోవడం లేదా! అయితే ఫిర్యాదు కోసం.

**1091 –** ఈవ్‌టీజింగ్,వరకట్నం,ఆకతాయిల ఆగడాలను గురించి ఫిర్యాదు చేయడానికి

**1098 –** పిల్లలపై వేధింపులు తప్పిపోయారా? వంటి వాటిపై సమాచారం ఇచ్చేందుకు.

**1100 –** మీ సేవా కేంద్రాలు సరిగా పని చేయక పోతే ఫిర్యాదు కోసం

**1500 –** బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ ఫోన్లకు సంబంధించిన సమాచారం కోసం

**133355 –** విద్యుత్ సమస్యలకు సంబంధించి సమాచారం కోసం

**155331 –** ఉపాధి కూలీ ఇవ్వకపోతే డబ్బులు ఇవ్వకపోతే

**155361 –** ప్రభుత్వ కార్యలయాల్లో ఇబ్బందులు పెడితే

**18001805232 –** తపాల బీమాలో వివరాల కోసం

**18002004599 –** ఆర్టీసీ బస్సుల సమయానికి రాకపోయిన, బస్సులో ఏమైనా ఇబ్బందులు ఉన్నా...

**18004253536 –** రైతులో పంట సాగులో సమాచారం కోసం

**9666023456 –** ఆన్‌లైన్ గ్యాస్ బుకింగ్ కోసం

# దుబాయ్‌లో బంగారం కొనుగోళ్ల జోరు

**అంతా జీఎస్టీ పుణ్యమే...**

దుబాయ్‌లో బంగారు ఆభరణాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయట. ఎందుకంటే మన దేశంలో అక్కడ కొనుగోళ్లకు బాగా పెంచినట్టు వ్యాపారులు చెబుతున్నారు. జూలై ఒకటో తేదీ నుంచి మన దేశంలో బంగారంపై జీఎస్టీ 3 శాతానికి పెంచిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దుబాయ్‌లో ధర భారత మార్కెట్‌తో పోల్చితే తక్కువగా ఉంటోంది. అందుకే అక్కడకు వెళ్లే భారత పర్యాటకులు, ఎన్ఆర్ఐలు బంగారం కొనేందుకుఆసక్తి చూపుతున్నట్టు వ్యాపారులు చెబుతున్నారు. గత రెండు వారాల నుంచి అయితే యుఏఇ మార్కెట్లో మన వారి హడావుడి మరీ ఎక్కువగా పెరిగిందట. సింగపూర్, శ్రీలంక మార్కెట్లలోనూ భారత పర్యాటకుల బంగారం కొనుగోళ్ల ఊపందుకున్నాయని తెలుస్తోంది. ఇక దుబాయ్ మార్కెట్లో మన వారు బంగారం కొనడానికి కారణం లేకపోలేదు. భారత మార్కెట్లో కొన్న 10 గ్రాముల బంగారం ధర దుబాయ్‌లో కొన్న బంగారం ధరతో పోల్చితే సుమారుగా రూ.3,500 వంకు తేడా ఉంటుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. దీన్ని పరిగణనలోకి తీసుకునే చాలా మంది దుబాయ్‌లో జ్యూలరీ షాపింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారట. ఏమైనా భారత్‌లో బంగారంపై పన్నులు పెరిగిన ప్రతిసారి దుబాయ్‌లోని పసిడి దుకాణాదారుల పంట పడుతోంది. బంగారంపై సుంకాలు పెంచిన ప్రతిసారీ విదేశాలకు వెళ్లి పసిడిని కొనే వారి సంఖ్య పెరుగుతోంది. ధరలో ఎక్కువ తేడా ఉన్నందు వల్ల కొంత మంది స్మగ్లింగ్‌కు కూడా పాల్పడుతున్నారు.

## ఎక్సైజ్‌శాఖ, సినీ పరిశ్రమను టీజర్,ట్రైలర్ వాడుకుంటుంది



**హైదరాబాద్:** డ్రగ్స్ వ్యవహారంపై ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తొలిసారి స్పందించారు. పూరీ జగన్నాథ్, సుబ్బరాజును 12 గంటల పాటు విచారించినట్లే డ్రగ్స్ తీసుకున్న పాఠశాల పిల్లలను కూడా విచారిస్తారా? అని వర్మ ఎక్సైజ్ శాఖ అధికారుల్ని ప్రశ్నించారు. ఎక్సైజ్‌శాఖ సినీ పరిశ్రమను టీజర్, ట్రైలర్‌లా వాడుకుని ఉనికి చాటుకుంటోందన్నారు. డ్రగ్స్ కేసులో నిజం ఏదైనప్పటికీ.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. మీడియా అకున్ సబర్వాల్‌ను అమరేంద్ర బాహుబలి స్థాయిలో చూపిస్తోందని, అది చూసి ఎస్.ఎస్. రాజమౌళి ఆయనతో 'బాహుబలి 3' తీస్తారేమోనని వర్మ ఫేస్‌బుక్‌లో వ్యాఖ్యానించారు. కొన్ని గంటల విరామం తర్వాత వర్మ ఫేస్‌బుక్‌లో మరో పోస్ట్ చేశారు. సబర్వాల్, ఆయన శాఖ సమగ్రతను ఎవరూ తప్పుబట్టడం లేదని అన్నారు. సరైన రుజువులు లేకుండా, వారి కుటుంబసభ్యుల తీవ్ర ఆవేదనకు కారణం కావడమే కాకుండా.. వారి ప్రతిష్ఠ దిగజార్చేలా మీడియా లీక్స్‌కు అనుమతించారని వర్మ పేర్కొన్నారు.

## చంద్రబాబు నజరానాలు

**ఫరూక్‌కు ఎమ్మెల్సీ**

**సోమిరెడ్డికి కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్**

**నంద్యాల :** నంద్యాల ఎన్నికలకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తివంచనలేకుండా కష్టపడుతున్నారు. అందులో భాగంగా మాజీ మంత్రి ఫరూక్‌ను గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ చేయాలని చంద్రబాబు నిర్ణయించారు. ఫరూక్‌ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయాలంటూ గవర్నర్ కు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి గవర్నర్ నరసింహన్ ఆమోదముద్ర వేశారు. . కర్నూలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ గా టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లును ముఖ్యమంత్రి నియమించారు. ఈ మేరకు జీవో నెంబర్ 280 జారీ అయింది. ఈ పదవిలో సోమిశెట్టి రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ నెల 27వ తేదీన ఆయన ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## అమరావతి అవినీతి మయం : చింతామోహన్

(మొదటిపేజీ తరువాయి)

నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.పోలవరం పేరు చెప్పి తండ్రీకొడుకులు కోట్లు సంపాదిస్తున్నారన్నారు. చెప్పులు లేకుండా తిరిగిన చంద్రబాబుకు రెండు లక్షల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. శాంతియుతంగా పాదయాత్ర నిర్వహించుకుంటానంటున్న ముద్రగడ యాత్రపై ఆంక్షలు విధించడం సరికాదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసే హక్కు అందరికి ఉందని.. రాష్ట్ర డీజీపీ సాంబశివరావు టీడీపీ నాయకుడిలాగా మాట్లాడుతున్నారన్నారు. బెదిరించే పద్ధతిలో మాట్లాడటం తప్పని అన్నారు.

# అమరావతికి త్వరలో కొత్త రైల్వేలైన్

- 2679 కోట్లతో 106 కిలోమీటర్ల లైన్‌కు
- ఉద్దండరాయునిపాలెం వద్ద అమరావతి సెంట్రల్ స్టేషన్

**రా.వా ప్రతినిధి- అమరావతి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతికి త్వరలోనే కొత్త రైల్వే లైన్ మంజూరు కానుంది. దీనికి సంబంధించి ప్రాథమిక సర్వేలన్నీ పూర్తయ్యాయని తెలిసింది. ప్రస్తుతం రైళ్లలో అమరావతి వెళ్లాలంటే గుంటూరు, విజయవాడ, మంగళగిరి స్టేషన్లలో దిగి బస్సుల్లో చేరుకోవాల్సి ఉంటుంది. రాజధానికి కొత్త రైల్వేలైన్ నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైల్వే మంత్రి సురేష్‌ప్రభు ఏపీ నుండే ప్రాతినిధ్యం వహిస్తుండటంతో రాజధాని అమరావతి సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే తుది నివేదికను రైల్వే ఉన్నతాధికారులకు పంపలేదు. ప్రస్తుతం గుంటూరు, నల్లపాడు రైల్వే స్టేషన్లలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. వీటితో సంబంధ లేకుండా సత్తెనపల్లి, నల్లపాడు మధ్య ఉన్న బందారుపల్లి సమీపం నుండి రాజధానికి కొత్తరైలు మార్గం వేయనున్నట్లు తెలిసింది. ఇక్కడి నుండి రైల్వే లైను ప్రారంభించి తాడికొండ, పెదపరిమి, అంబేద్కర్ వనం మీదుగా ఉద్దండరాయునిపాలెం అక్కడి నుండి ఉండవల్లి చేరుకుని కృష్ణానదిలో మీద కొత్తగా రైలు కమ్ రోడ్ బ్రిడ్జిని నిర్మించి అటు చెన్నై, కోలకతా, ఢిల్లీ మార్గాలకు వెళ్ళే లింక్ చేస్తారు. దీనికి తోడు రాయలసీమ గుంటూరు జిల్లా నుండి సిమెంట్ ఇతర ఉత్పత్తులను దేశంలోని ప్రాంతాలకు తీసుకెళ్ళే గూడ్సు రైళ్ళన్నీ కొత్తగా నిర్మించనున్న అమరావతి మార్గం గుండా నడపాలని అధికారులు ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రారంభంలో ఈ మార్గంలో ట్రాఫిక్ తక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ మార్గం గుండా గూడ్సులను నడిపితే మేలని కొందరు అధికారులు సూచించినట్లు సమాచారం. రాజధాని గుండా వెళ్ళే రైలు మార్గం మొత్తం 106 కిలోమీటర్లు ఉంటుందని, ఈ రైలు మార్గం నిర్మాణానికి రూ.2679కోట్లు వ్యయం అవుతుందని ప్రాథమిక అంచనాలు రూపొందించినట్లు సమాచారం. పరిపాలన నగరం నిరించబోయే ఉద్దండరాయునిపాలెం సమీపంలో అత్యాధునిక వసతులతో అమరావతి సెంట్రల్ స్టేషన్‌ను నిర్మిస్తారని కూడా తెలుస్తోంది.ఈ స్టేషన్‌తో పాటు మరికొన్ని చిన్న స్టేషన్లను కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. అయితే రాజధానిలో ముఖ్యమైన ప్రధాన ప్రాంతాలు ఎక్కడ అనే అంశాన్ని బట్టి ఆ స్టేషన్లను ఏర్పాటు చేస్తారని తెలిసింది. త్వరలోనే రాజధాని రైల్వే లైను తుదినివేదికను కేంద్ర రైల్వే శాఖ ఉన్నతాధికారులకు పంపుతారని, ఆ తర్వాత నిర్మాణానికి టెండర్లు పిలుస్తారని తెలియవచ్చింది.




శ్రీ కల్కి అందరివారు

విశ్వశాంతి ధర్మ స్థాపకులు,దైవ సత్యస్వరూపి, లోక రక్షకులు జగద్గురువులు శ్రీ కల్కి

ఎం.బేగ్

కలియుగ కాల ప్రమాణము 4,32000 సంవత్సరాలు 3658 వ సం॥క్రీ॥ శ॥ 570 సం॥లో వచ్చారు. శ్రీ కల్కి

అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) వారు

కలియుగము మహా మంత్రమునకు సామ వేదములో

హో హో 1 లా ఇలాహ — హూ హూ 2 ఇల్లల్లాహు — హీ హీ 3 మొహమ్మదుర్ రసూలుల్లాహ

8143307812

ఎవరూ నరకానికి పోకుండా స్వర్గానికి వెళ్లాలనే ఆకాంక్షిస్తూ..

ఉపరాష్ట్రపతి రేసులో

# ఉషాపతి వర్సెస్ గాంధీ మనుమడు

**పేరు :** ముప్పవరపు వెంకయ్య నాయుడు
**పుట్టిన తేది :** 01.07.1949
**పుట్టిన ఊరు :** చవటపాళెం, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా
**తల్లి :** రమణమ్మ
**తండ్రి :** రంగయ్య నాయుడు
**భర్య :** ముప్పవరపు ఉష
**విద్యార్హతలు :** బి.ఎ., బిఎల్.
**పిల్లలు :** కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె దీపా వెంకట్
**వృత్తి :** రాజకీయ నేత, సామాజిక కార్యకర్త, రైతు
**చేపట్టిన పదవులు**

- 1977-80 : జనతా పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు, ఏపీ
- 1978-80, 1983-85 : ఎమ్మెల్యే, ఏపీ
- 1980-83 : ఆల్ ఇండియా బీజేపీ యువజన విభాగ ఉపాధ్యక్షుడు
- 1988-93 : ఏపీ బీజేపీ అధ్యక్షుడు
- 1993-2000 : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి
- 1998 ఏప్రిల్ : రాజ్యసభకు ఎన్నిక ( కర్ణాటక నుంచి)
- 2000 సెప్టెంబర్-2002 జూన్ : కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి
- 2002 జూలై-2004 అక్టోబర్ : బీజేపీ జాతీయ అధ్యక్షుడు
- 2004 జూన్ : రాజ్యసభకు రెండోసారి ఎన్నిక ( కర్ణాటక నుంచి)
- 2006-08 : పిటిషన్ల కమిటీ చైర్మన్ (రాజ్యసభ)
- 2010 జూన్ : మూడోసారి రాజ్యసభకు ఎన్నిక( కర్ణాటక నుంచి)
- 2014 మే- 26-2016 జూలై 6 :కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి, గృహ నిర్మాణం, పట్టణ పేదరిక నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి



- 2016 మే : నాలుగో సారి రాజ్యసభకు ఎన్నిక (రాజస్తాన్ నుంచి)
- 2016 జూలై 6 నుంచి ఇప్పటి వరకు : పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణం, పట్టణ పేదరిక నిర్మూలన, సమాచార ప్రసార శాఖాల మంత్రి
- జైలు జీవితం : ఎమర్జెన్సీ కాలంలో మీసా చట్టం కింది అరెస్టయిజైలు జీవితం గడిపారు.
- ఎన్‌డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా వెంకయ్యనాయుడు 18న నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ కార్యదర్శి అమిత్‌షా, విదేశీవ్యవహారాల శాక మంత్రి సుష్మాస్వరాజ్,ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, బీజేపీ సీనియర్ నాయకులు మురళీమనోహర్‌జోషి, అద్వానీల సమక్షంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆగస్టు 5న జరగనున్న ఎన్నికల్లో ఆయన గెలుపు లాంఛనమే.

**పేరు :** గోపాల కృష్ణ దేవదాస్ గాంధీ
**పుట్టిన తేది :** 22.4.1946
**పుట్టిన ఊరు :** ఢిల్లీ
**తల్లి :** సి.రాజగోపాలాచారి కుమార్తె లక్ష్మి
**తండ్రి :** దేవదాస్ గాంధీ
**భార్య :** తారాగాంధీ, ఇద్దరు కూతుళ్లు
**విద్యార్హతలు :** సెయింట్ స్టీఫెన్ కాలేజ్(ఢిల్లీ)లో ఆంగ్లంలో పీజీ ఆపై ఐఏఎస్‌కు ఎంపిక

- 1968-1985: వరకు ఐఏఎస్ అధికారిగా పనిచేశారు.
- 1985-87 : ఉపరాష్ట్రపతి సంయుక్త కార్యదర్శి
- 1987-92: రాష్ట్రపతి సంయుక్త కార్యదర్శి
- 1992 : లండన్‌లోని నెహ్రూ సెంటర్‌లో సాంస్కృతిక రాయబారిగా ఉన్నారు.
- 1997-2000 : రాష్ట్రపతి కార్యదర్శిగా పనిచేశారు
- 2002-2003 : నార్వే, ఐస్‌ల్యాండ్ రాయబారిగా పనిచేశారు
- 2003-'04 : శ్రీలంక హైకమిషనర్,
- 2004- 2009 : పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా పదవీబాధ్యతలు
- 2011-2014 : కళాక్షేత్ర చైర్మన్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు



- 2012-14 : ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్వాన్స్‌డ్ స్టడీస్ ఛైర్మన్‌గా పనిచేశారు.

### గోపాలకృష్ణ గాంధీ నామినేషన్



ప్రతిపక్షాల ఉమ్మడి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా గోపాలకృష్ణ గాంధీ 18న నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ,జేడీ(యూ), వామ పక్షాలు, తృణమూల్ కాంగ్రెస్‌ల తో కలిపి 18 ఎన్డీ యేతర పార్టీలు మద్దతు ఇస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతన జూన్11న జరగిన సమావేశంలో 18 ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవంగా గోపాలకృష్ణ గాంధీని ఎనుకున్నాయి. జేడీ(యూ) కూడా తన మద్దతు తెలిపింది. ఆగస్టు 5న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేయనున్న గోపాలకృష్ణ గాంధీ త్వరలోనే ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.

**- ఖాన్**

# 'లవ్‌లీ' ని మించిన 'వైశాఖం'



**మ**హిళా దర్శకులు ప్రపంచవ్యాప్తంగా తక్కువే. తెలుగులో మరీ తక్కువ. భానుమతి లాంటి నటీమణులు కొందరు దర్శకత్వ బాధ్యతలు చేపట్టినా వారు చేసినవి చాలా తక్కువ. తెలుగులో అత్యధిక చిత్రాలు చేసిన మహిళా డైరెక్టరు విజయనిర్మల కాగా, ఆ తర్వాతి స్థానం బి. జయ ఆక్రమించుకున్నారు. జయ కేవలం ప్రేమ కథలకే పరిమితం కాలేదు. విభిన్న కథలతో తనదైన శైలిలో వినోదాత్మక చిత్రాలను అందించారు. ఆత్యంతం హాస్యంతో సాగే 'లవ్‌లీ' చిత్రం తర్వాత జయ చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు 'వైశాఖం'తో ముందుకొస్తున్నారు. 'లవ్‌లీ' సినిమా సాధించిన విజయం తెలిసిందే కదా! 'వైశాఖం' దానికంటే మంచి సినిమా కాబోతోందని ఫిలింనగర్ టాక్. ఇందులో హరీష్, అవంతిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రంలోని 'కంట్రీ చిలకా...' పాట చిత్రీకరణకు 120 గంటల సమయాన్ని వెచ్చించామని, అది అద్భుతంగా తెరకెక్కిందనీ చెబుతున్నారు. త్వరలో మనమూ చూసి ఆనందిద్దాం.

# డ్రగ్స్‌కేసు విచారణలో తరుణ్



**హైదరాబాద్:** డ్రగ్స్ వ్యవహారంలో నోటీసులు అందుకున్న తరుణ్ విచారణకు హాజరయ్యారు. తండ్రి చక్రపాణితో కలిసి ఆయన ఉదయమే సిట్ కార్యాలయానికి బయల్దేరి వచ్చారు. ఇప్పటికే ఈ కేసులో ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, కెమేరామేన్ శ్యామ్‌కే నాయుడు, నటుడు సుబ్బరాజును సిట్ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. సుబ్బరాజు విచారణ ఆధారణంగా తాజాగా మరో 15మంది సినీనటులకు నోటీసులు పంపించనున్నారు. శనివారం తరుణ్ విచారణ జరగనుంది. తరుణ్ బంజారాహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 12లోగల తన ఇంటి నుంచి తండ్రితో కలిసి ఓ గుడికి వెళ్లి అక్కడి నుంచి విచారణకు హాజరయ్యేందుకు బయల్దేరారు. ఈ నేపథ్యంలో కెల్విన్‌తో సంబంధాలు, డ్రగ్స్ మాఫియాతో లింకులు, గతంలో డగ్స్ తీసుకున్నారా తదితర ప్రశ్నలను సిట్ అధికారులు తరుణ్ కోసం సిద్ధం చేశారు. గతంలో పబ్ నిర్వహించిన తరుణ్ ప్రస్తుతం దానిని కొనసాగిస్తున్నారా లేదా అనే విషయం కూడా తేలాల్సి ఉంది. మొత్తానికి ఉదయం 10గంటల తర్వాత తరుణ్ విచారణ ప్రారంభంకానున్నట్లు తెలుస్తుంది.

## మహిళలు వృథాగా

# కాలం గడిపే బదులు...

**వం**దల సంవత్సరాలుగా ఎవరికీ రాని ఓ మంచి ఆలోచన సింహాచల ఆలయ కమిటీవారికి వచ్చింది. అదేమిటంటే

సింహాచలంలో గుడికి వెళ్ళిన భక్తులందరికీ మొక్కను ప్రసాదంగా పంచిపెడుతున్నారట. 30 ఎకరాల్లో వివిధ రకాల నక్షత్రాలకు సంబంధించిన మొక్కల్ని పెంచుతున్నారు. తిరుపతి ప్రసాదం లానే సింహాచల ప్రసాదమూ ప్రసిద్ధమైంది. అక్కడ ఎప్పుడూ ఇచ్చే లడ్డూ, పులిహోర, డ్రైఫ్రూట్స్‌తోబాటు ఇప్పుడు వారివారి నక్షత్రాలను బట్టి ఉసిరి, నేరేడు, వెదురు రావి జువ్వి వేప - ఇలా 27 రకాల మొక్కలను ప్రసాదంగా ఇస్తున్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ఎంత చక్కటి ఆలోచన?!

కొద్ది సంవత్సరాలుగా పెళ్ళీ పేరంటం లాంటి వేడుకల్లో రకరకాల ప్రెజెంటేషన్లకు బదులు చక్కటి మొక్కను గిఫ్టుగా ఇవ్వడం ఒక ఆచారంగా ఉంది. కానీ ఇది చాలా అరుదు. బహుశా వెయ్యిమందిలో ఒక్కరు మాత్రమే ఇలా చేస్తున్నారు. ఇప్పుడా మంచి ఆచారం విస్తృతమైంది. పూజారిచేత ఇప్పించడాన మాత్రమే ప్రసాదం కాలేదు. నిజానికి ఓ మంచిమొక్కను దారెమ్మట మొలిచిన పిచ్చిమొక్కల్లోంచి పెకిలించుకు తీసికెళ్ళి ఇంట్లో పాతిపెట్టి పోషించినా అదీ మహా ప్రసాదమే. చెట్ల అవసరం గురించి ఎంత



తెలిసినా మనం వాటిని పెంచడంలేదు. పైగా నిర్దయగా నరికిపారేస్తున్నాం. ఇప్పుడు పర్యావరణం కలుషితమైపోతోందనే తపనతో కాకున్నా, కనీసం ప్రసాదంగా ఇచ్చిన మొక్కను సాకకుండా పడేస్తే ఏమవుతుందోనన్న భయభక్తులతోనయినా ఇచ్చిన ఆ ఒక్క మొక్కనయినా పెంచి పోషిస్తే తమకి మేలు చేసుకోవడమే కాదు, దేశానిక్కూడా ఎంతో కొంత సేవ చేసినట్లే కదా!

మనలో చాలామందిమి అపార్ట్‌మెంట్ల లోనో లేదా ఇరుకైన పోర్షన్లలోనో కాలం గడుపుతున్నాం. అందువల్ల 'మనమేమైనా విశాలమైన ఖాళీస్థలం వున్న పెద్దిళ్ళల్లో వుంటున్నామా, జానాబెత్తెడు జాగా లేని మనకెక్కడ కుదుర్తుంది మొక్కలు పెంచడం' అని తేలిగ్గా తీసిపారేస్తాం. కానీ ఇదంతా తప్పించుకునే సాకు మాత్రమే. మనసుంటే మార్గం వుండి తీరుతుంది. ఇంట్లో ఖాళీస్థలం లేకపోతే పనిచేసే ఆఫీసు ముందో, రోడ్డు పక్కనో, అదీ వీలుకాకపోతే ఊరికి దూరంగా ఉన్న స్థలంలోనయినా సరే మొక్కలు నాటితే అవే పెరిగిపెద్దయి మనందరినీ కాపాడతాయి. తినేసిన పండ్ల విత్తనాలను చెత్తబుట్టల్లో పడేయకుండా ఓ కవర్లో వేసి వుంచి వర్షాకాలంలో ఖాళీస్థలం ఉన్నచోట ఎక్కడయినా సరే విసిరేయండి, అవే మొలకెత్తి చెట్లవుతాయి.. వాటిని పిల్లలంత శ్రద్ధగా సాకనవసరంలేదు అంటూ వాట్సప్ మెసేజ్‌లు కూడా వస్తున్నాయి. నిజమే, పిల్లలయినా మనం వృద్ధులమయ్యాక చూస్తారో, చూడరో, పట్టించుకుంటారో లేదో కానీ చెట్లు మాత్రం తప్పకుండా మన రుణం తీర్చుకుంటాయి. ఇంకా మాట్లాడ్తే మనల్నే కాదు, మన పిల్లల్ని, వాళ్ళ పిల్లల్నీ కూడా కాపాడతాయి.ఇప్పటికయినా మించిపోయింది లేదు, మీరెన్ని మొక్కల్ని నాటుతారో, దానివల్ల కొన్ని తరాలకి ఎంత మేలు చేయబోతున్నారో మీరే ఆలోచించుకోండి! మనం ఎన్నో విషయాలకి గంటలకొద్దీ సమయాన్ని ఖర్చు చేస్తాం. ఒక్కోసారి ఏదీ చేయకుండా పిచ్చి ఆలోచనలతో వృథాగా సయమం గడిపేస్తాం. అంతకంటే మొక్కలమీద ధ్యాసపెడితే మనకి మనమే కాదు, మొత్తం లోకానికే మేలు చేసినవాళ్ళమవుతాం.

**- లేఖ**

Printed by Pattan Hussain Khan, published by Pattan Hussain Khan on behalf of Vastitude media pvt ltd.and printed at Jagathi Publications Ltd.
D.No: 5-625,Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. publised at 6-45/1, Rayapudi, Guntur (DT), A.P. Editor: Pattan Hussain Khan,
Ph: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622. Postal Regd. No.GTR/84/2016-18